

# నవభూమి

తెలంగాణ అనుబంధం

22 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


## అందరి సహకారంతో ఇందిరమ్మ రాజ్యంలో

# ప్రజాసమస్యల పరిష్కారం



■ ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 21** :వేములపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వేములపల్లి మండల కార్యాలయంలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం , రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శిల పాత్ర చాలా కీలకమన్నారు. వేములపల్లి మండలంలో ధాన్యం పండించే రైతులు అధికమని ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లులకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు అందరూ గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు రవాణా విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారులు అన్ని మరమ్మతు పనులు చేయాలని ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించి మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందన్నారు. అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు వాటి పరిష్కారం కూడా వేగంగా జరగాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలంటే ప్రజా పాలన విజయవంతంగా నిర్వహిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు టీ. అర్జున్, కాంతారెడ్డీ, ఎల్లారెడ్డి, తహసీల్దార్ ఎండీ. సాధత్, ఎంపీడీఓ శారద,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







## అస్థిత్వ వేదనా

# భరితం 'ఖుర్బానీ'

■ ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్

■ సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ఆవిష్కరణ

■ రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సాహితీకార్యక్రమం

■ తాడి ప్రకాశ్ అధ్యక్షన జరిగిన సభకు ప్రముఖులు హాజరు

**రవీంద్రభారతి-నవభూమిప్రతినిధి:** కవి,రచయిత, నటుడు,దర్శకుడు సయ్యద్ గఫార్ రచించిన ఖుర్బానీ కథల సంపుటి ముస్లిం అస్థిత్వ వేదనలకు అద్దం పట్టిందని ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాల్లో సయ్యద్ గఫార్ రచించిన కథల సంపుటి 'ఖుర్బానీ'ని ఆవిష్కరించిన కె శ్రీనివాస్ అనంతరం ప్రసంగిస్తూ ముస్లింలు తమ వ్యధలను తామే రాసుకుంటుండటం వల్ల వాళ్ల జీవితాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ముస్లిం జీవితాలను తన కోణం నుంచి చూసిన తీరు అద్భుతమన్నారు. సభకు అధ్యక్షత వహించిన తాడి ప్రకాశ్ మాట్లాడుతూ కథలను అద్భుతంగా మలిచే కనికట్టు గఫార్‌కు ఉందన్నారు. ప్రముఖ చరిత్ర కారుడు,కవి డా.రామోజు హరగోపాల్ మాట్లాడుతూ ఖుర్బానీ కథలు గుడ్ ఫీల్ కలిగించాయన్నారు. యథార్థ పాత్రల ముందు కూర్చొని రచయిత వాళ్ల అంతరంగాన్ని ఆవిష్కరించినట్లుగా ఉందన్నారు. కవియిత్రి జూపాక సుభద్ర కథలను సమీక్షిస్తూ 13 కథలు నిజజీవితాన్ని ఆవిష్కరించాయన్నారు. హంస కథలో చెత్తను ఏరుకునే అమ్మాయి చదువు పట్ల పడే తాపత్రయం కన్నీళ్లు తెప్పిస్తాయన్నారు. వేధనాభరితంగా, హృద్యంగా రచయిత పాత్రలను చిత్రీకరించారన్నారు. కవి,రచయిత కృపాకర్ మాదిగ మాట్లాడుతూ అస్థిత్వ కథలు మరెన్నో రావాలన్నారు. అనేక అణచివేతల మధ్య ముస్లింలు ఇప్పుడు చక్కని రచనలు చేస్తున్నారన్నారు. కేంద్ర పురస్కార గ్రహీత సినీ గేయ రచయిత అశోక్ తేజ మాట్లాడుతూ గఫార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సీఎం ఓస్డీ వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ముల్కనూరు గ్రంథాలయం ఐదు సార్లు నిర్వహించిన కథల పోటీల్లో ఐదుసార్లు బహుమతిని సయ్యద్ గఫార్ గెల్చుకున్నాడని చెబుతూ ముల్కనూరు గ్రంథాలయ స్థాపన గురించి వివరించారు. అలాగే మట్టి ముద్రణ తరఫున మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ తన తండ్రి ఆశయం మేరకు పుస్తకాల ప్రచురణ ప్రారంభించానని, కొందరి రచనలను అనుకున్న ప్రకారం పూర్తి చేయలేకపోయా నని, మరిన్ని పుస్తకాలు వెలుగులోకి తీసుకువస్తానని పేర్కొన్నారు. ప్రజా యుద్ధ నౌక దివంగత గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ తన తండ్రి గద్దర్‌కు పుస్తకాలంటే విపరీతమైన ప్రీతి అన్నారు. పుస్తకాల కోసమే తాను నిర్వహిస్తున్న స్కూల్లో పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశానన్నారు. సాహితీ విమర్శకుడు జిలకర శ్రీనివాస్ ముస్లిం అస్థిత్వ కథలకు ఖుర్బానీ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి షెహనాజ్ (అనంతపురం),విముక్తికోసం సినిమా దర్శకులు ఉదయ్‌కుమార్,ప్రముఖ రచయిత చంద్రశేఖర ఆజాద్ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. తొలుత షేక్ బాబా ఆలపించిన గానం అందర్నీ ఆకట్టుకుంది. కథా రచయిత గఫార్ సభకు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా నవభూమి తెలుగు దినపత్రిక సంపాదకులు అజీద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. మూడున్నర గంటల సేపు సాగిన ఈ సాహితీ కార్యక్రమానికి వచ్చిన సాహితీ ప్రియులు చివరిదాకా ఉండటం విశేషం.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎండి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి 21 అక్టోబర్ (నవభూమి):** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బొమ్మర వెంకన్న కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎండి పరిపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం వంటనూనె మరియు నగదు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్ ,పాశం నరోత్తం రెడ్డి ,ఎండి యూసఫ్ ,చెల్లోజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎండి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం మేకల తండ గ్రామపంచాయతీకి చెందిన లాకావత్ శ్రీను ఇటీవల కాలంలో పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని తనని తాను కాల్చుకున్న శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డ వారు మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకతీతంగా నిరుపేద కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తండాకు చెందిన మాజీ సర్పంచ్, సురేష్, తండా పెద్దలు గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి 21 అక్టోబర్ (నవభూమి ):** రాయపర్తి మండలం బాలు నాయక్ తండా కు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు జుమ్మీలాల్ అన్న కూతురు మంజుశ్రీ -రాజేందర్ ల వివాహ మహోత్సవ వేడుక వారి స్వగృహంలో జరగగా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,మండల ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య మండల నాయకులు :- రే%శీ%టలా గోవర్ధన్ రేడ్డి,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,చిర్రా మల్లయ్య,కిషన్ నాయక్,దేదావత్ రామ, పరమేష్,సురేదర్,లక్ష్మణ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



### గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

# నిఘా ఎక్కడ?

- గ్రామాలలో బెల్ట్ షాపుల జోరు..మద్యం జోరు,బెల్టుషాపులుఫుల్
- మూడు పువ్వులు ఆరు కాయలుగా వైన్స్ సిండికేట్ దందా
- ప్రజల నడ్డి విరుస్తున్న వైన్ షాప్ యజమానులు
- ఉరుకొండ మండల మద్యం ఏరులై పారుతోంది







**ఊరుకొండ,అక్టోబర్ 20,(నవభూమిన్యూస్):-** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండమండలంలోని మద్యం ఏరులై పారుతోంది.మద్యం విక్రయాల లక్ష్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి.గ్రామాలలో వందలాది బెల్టుషాపులు కనీవినీ ఎరుగని రీతిలో గ్రామాలలో వెలిశాయి. దీంతో గ్రామాలలో మత్తులో జోగుతున్న అన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.ఊరుకొండ మండలంలో జోరుగా బెల్టుషాపుల దందాను సాగిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.ఇంటింటికీ తాగునీరు నల్ల లాగా ప్రతి గ్రామాలలో పదుల కొద్దీ బెల్ట్ షాపులు వెలువడడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.వైన్ షాపులకు బెల్ట్ షాపులు లింకు..ఊరుకొండ మండలంలో మద్యం వ్యాపారం జోరుగా సాగేందుకు వైన్ షాప్ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్టుషాపులను ఆదాయ వనరులుగా చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.ఇందులో ఎక్సైజ్ అధికారులు మిన్నక ఉండడంతో మద్యం షాపు ఓనర్ లకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి.మండలంలో మద్యం షాపులకు లింకుగా బెల్టుషాపులను ఏర్పాటు చేస్తున్నారు.దీంతో మునుపెన్నడూ లేని విధంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్టు షాపుల దందా యదేచ్ఛగా సాగుతోంది.ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న బెల్టుషాపులను నిర్మూలించాల్సిన అధికారుల చోద్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆటోలు,కార్లతో మద్యం సరఫరా..మద్యం వ్యాపారం లాభదాయకంగా సాగేందుకు.వైన్ షాపులకు అనుబంధంగా వెలసిన వందలాది బెల్టు షాపులకు చర్చనీయాంశంగా మారింది.ఒక్కో వైన్ షాప్‌కు అనుసంధానంగా పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉన్నాయి. బెల్టు షాపులకు ఓనర్లే ప్రత్యేకంగా ఆటోలు కార్లు మద్యాన్ని సరఫరా తీసుకుంటున్నారు.దీంతో బెల్టుషాపులు మద్యం విక్రయాలు 24 గంటలు తలమునకలై ఉన్నాయి.వైన్ షాపుల కంటే బెల్టుషాపుల ద్వారానే మద్యం విక్రయాలు ఊరుకొండ మండలంలో అధికమయ్యాయి.వైన్ షాపుల మద్యం విక్రయాలు నిబంధనల మేరకు సాగుతుంటే,బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు మాత్రం నిరంతరాయంగా మారాయనంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తోంది.బెల్టు షాపులను ప్రోత్సహించడమే పెద్ద నేరమైన నప్పటికీ, వైన్ షాపు మరో అడుగు ముందుకేసి మద్యాన్ని బెల్టు షాపులకు సరఫరా చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారన్న విమర్శలు పెల్లుబికుతున్నాయి.ధనార్జనే ధ్యేయంగా బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాపు లపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామాలలో బెల్టుషాపుల కలకలం...మండలంలో ఆయా గ్రామాలలో అక్రమంగా వెలసిన బెల్ట్ షాపులు పచ్చని సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి.ప్రశాంతంగా ఉన్న కుటుంబాల్లో బెల్టు షాపులు అశాంతిని రేపుతున్నాయి. అందుబాటులో బెల్ట్ షాపులు ఉండడంతో మద్యానికి బానిసవుతున్నారు. దీంతో కుటుంబాల్లో గొడవలు,కలతలు నిత్యకృత్యమయ్యాయి.వీధుల్లోనే బెల్టు షాపులు మద్యాన్ని కుమ్మరిస్తున్నాయి.మద్యం కళ్ళముందే అందుబాటులోకి రావడంతో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ మద్యానికి బానిస అవుతున్నారు. అంతేకాకుండా బెల్టు షాపు ఓనర్లు మద్యం విక్రయాలను తమ ఇష్టానుసారంగా సాగిస్తున్నారు.రాత్రిళ్లు మద్యం విక్రయాలను అధిక ధరలకు అమ్ముతున్నారు.ఆ సమయంలో వైన్ షాపులు మూసి ఉండడంతో ఇదే అదునుగా ఎక్కువ ధరకు మద్యాన్ని అమ్ముతున్నారు.కుటుంబాల వినాశనానికి కారణమైన బెల్టుషాపులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అంతేకాకుండా తమ ఆదాయం రెట్టింపు కోసం బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాపు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్టుషాపులను అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న వైన్ షాప్‌లను సీజ్ చేయాలని కార్మిక కుటుంబాలు అధికారులను కోరుతున్నాయి. అంతేకాకుండా బెల్టుషాపుల దందాకు అవకాశం ఇస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తుంది.

## కాలికి సర్జరీ జరిగిన వ్యక్తిని పరామర్శించిన నాయకులు

**రాయపర్తి 21 అక్టోబర్ (నవభూమి ):**మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లిజోనుగొని రవిలి కాలుకి సర్జరీ జరుగగా వారిని పరామర్శించిన.... పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి , మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు ,రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య తదితరులు పరామర్శించారు.



## మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం





**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజక వర్గంలోని పలు మండలాలకు నూతన రహదారులకు 25 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గాను సోమవారం రోజున కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంథని నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు,అదే విధంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తున్న శ్రీనుబాబు కు కాటారం మండల ప్రజల పక్షాన అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమన్వయ అధికారిగా గిరిజన సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు

### పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించిన కళాశాల సిబ్బంది

**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:**గిరిజన గురుకులాల కార్యదర్శి ఆదేశాల మేరకు గురుకులాల పర్యవేక్షణ సౌలభ్యం కొరకు భూపాలపల్లి జిల్లా సమన్వయ అధికారి (డిసిఓ) గా కాటారం గిరిజన సంక్షేమ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ బి.లాలు నియమితులైనారు.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ కళాశాల బాలుర కాటారం బోధన,బోధనేతర సిబ్బంది,స్థానిక బాలికల కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం బాలుర కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి,బల రాములు, వెంకటయ్య,రజనీకాంత్, వేల్పుల సంపత్,కె. రాజయ్య,పిడి మహేందర్,పీఈటి మంతెన శ్రీనివాస్,కోచ్ వెంకట్,అధ్యాపక,ఉపాధ్యాయ బోధన సిబ్బంది,బోధనేతర సిబ్బంది జక్కు వీరయ్య,గట్టు రవీందర్, అల్లం మల్లయ్య,పెండ్యాల సత్యనారాయణ,బీసుల శ్రీనివాస్ లు అలాగే బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఏం. సరిత,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కె.కల్పన,సిబ్బంది పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం
- మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీ షటిల్ టీం సభ్యుల రక్తదానం

**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** సోమవారం రోజున పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు.జిల్లా ఎస్పి కిరణ్ ఖరే పిలుపు మేరకు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీ షటిల్ టీం సభ్యులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురు సభ్యులు రక్తదానం చేశారు.మొదటగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అమరులు అయినా పోలీసులకు నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ దేశ,రాష్ట్ర శాంతి భద్రతల విషయంలో పోలీసు లదీ కీలక పాత్ర అని, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తమ విధులను నిర్వహిస్తారు అని అన్నారు.యువ పోలీసులు అమరులు అయినా పోలీసులను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.రక్త దానం అనేది ప్రాణ దానం లాంటిది అని సూచించారు.పేషంట్లకు అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే ఎట్టి పరిస్థితు లలో అయినా రక్త దానం చేసి ప్రాణాన్ని నిలబెట్టవచ్చని పేర్కొన్నారు.రక్త దానము చేసినా వారిలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్,భూపెల్లి రాజు,కొండగొర్ల రాంనారాయణ,ఆత్మకూరి కుమార్, మారుపాక రాజేంద్ర ప్రసాద్,గూడెపు సురేందర్, పంతకాని వినయ్ తదితరులు పాల్గోన్నారు.రక్త దానం చేసిన సభ్యులను కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి,సీఐ నాగార్జునరావు,ఎస్ఐ అభినవ్ లు అభినందించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేసిన సభ్యులను స్థానికులు ప్రశంసించారు.





# ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జ్వరాలకు అన్ని రకాల రక్తపరీక్షలు ఉచితంగానే చేయబడును,సద్వినియోగం చేసుకోవాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- ఆదివారం పేట గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో సోమవారం రోజున కాటారం వైద్యాధికారిని డాక్టర్ ఎం.మౌనిక ఆదేశాల ప్రకారం డ్రైడే కార్యక్రమాలు చేపట్టారు.ఆదివారం పేట గ్రామంలో సోమవారం రోజున ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు.గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.రక్తదానం గురించి ప్రజలకు గ్రామంలో అవగాహన కల్పించారు.డ్రైడే నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా,కలరా లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సాధ్యమవుతుంధని తెలియజేసారు.కావున ఇంటి చుట్టూ పరిసరాలు ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి చుట్టూ నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,నీటి గుంటలో మురికి నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు పుట్టి పెరుగు తాయని,కావున మురికి గుంటలను పూడ్చి వేయాలని అవగాహన కల్పించారు.ఇంట్లో కొబ్బరి బొండాలు,ప్లాస్టిక్ పాత టైర్లు లేకుండా చేసు కోవాలని, నీటి పాత్రులపై మూతలు ఉంచు కోవాలని,దోమ తెరలు వాడాలనీ,దోమలు కుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలని సూచించారు.జ్వరము అని తెలియగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఉచిత రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ఉచితంగా చేయబడతాయి.కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ నిర్మల,హెల్త్ అసిస్టెంట్ టీ.సమ్మయ్య,ఎఏన్ఎమ్ జె.శ్యామల, ఆశ వర్కర్ లత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చొప్పదండిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**చొప్పదండి, అక్టోబర్ 21 (నవభూమి):** చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామన్నారు. కొనుగోలు కేంద్రంలో అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. అంతకుముందు మండలంలోని రుక్మాపూర్, కొలిమి కుంట ,భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పురం రాజేశం, మునిగాల సుధాకర్ గౌడ్, కదారి శంకర్, పెరుమాండ్ల గంగయ్య, రాజేందర్ రెడ్డి, వడ్లూరి లచ్చయ్య, విండో డైరెక్టర్ గుర్రం ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిదినపల్లి పాఠశాల భవన కూల్చివేత సమస్యను వెంటనే పరిష్కరించాలి

## ప్రధానోపాధ్యాయులు,కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్





**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:**భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని చిదినపెల్లి ప్రైమరీ పాఠశాల భవనాన్ని కూల్చివేసిన ఘటన పై సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. కాటారం మండలం చిదినపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్లో అక్రమంగా పాఠశాల భవనాన్ని కూల్చి వేశారని, హెడ్మాస్టర్ కు,కాంట్రాక్టర్ కు కూల్చి వేయడానికి ఎటువంటి అనుమతులు లేకుండా కూల్చి వేసారని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వెంటనే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్,కాటారం మండల ఉపాధ్యక్షులు తరుణ్,తదితరులు పాల్గొన్నారు

# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**చొప్పదండి; అక్టోబర్ 21 (నవభూమి):** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కరీంనగర్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ అన్నారు. చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సోమవారం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ గంజాయి తదితర చెడలవాట్లకు బానిసలు అయితే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి, కవిత, మాలతి తదితరులు పాల్గొన్నారు.




# ఈబీఐటడిఏ సంవత్సరానికి 35% పెరిగింది

**హైదరాబాద్; 21 అక్టోబర్,(నవభూమి)** సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఐ ఎస్ ఓ 22000:2018 మరియు యు ఎస్ ఎఫ్ డి ఏ సర్టిఫైడ్ అగ్రో ప్రొడక్ట్ ఎఫ్ ఎం సి జి సెక్టార్‌లో అగ్రగామిగా ఉంది, ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో అమ్మకాలలో ?500 కోట్లను అధిగమించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ సాఫల్యం %ాఖీు% యొక్క ప్రీమియం ఆఫర్‌లకు పెరుగుతున్న ప్రజాదరణను నొక్కి చెబుతుంది, ప్రత్యే44కించి 'నింబార్క్' బ్రాండ్ క్రింద దాని ఆర్గానిక్ ఉత్పత్తులు, నాణ్యత పట్ల కంపెనీ యొక్క దృఢమైన నిబద్ధత కారణంగా చెప్పుకోదగ్గ లాభాల వృద్ధిని సాధించింది.ఎఫ్వై 25 మొదటి అర్ధభాగంలో, ఎఫ్.వై24 అదే కాలంతో పోలిస్తే, కంపెనీ ఈ క్రింది ఆర్థిక ఫలితాలను నివేదించింది - మొత్తం ఆదాయం రూ 504.36 కోట్లుగా ఉంది, రూ 392.90 కోట్ల నుండి 28.37% పెరుగుదల. ఈబిఐటిడిఏ 35.53% పెరిగి రూ 25.19 కోట్ల నుండి 34.14 కోట్లకు పెరిగింది. పి ఎ టి 45.22% గణనీయమైన పెరుగుదలను చూసింది, రూ 7.74 కోట్లతో పోలిస్తే రూ.11.24 కోట్లకు చేరుకుంది.సర్వేశ్వర్ గ్రూప్ చైర్మన్ శ్రీ రోహిత్ గుప్తా మాట్లాడుతూ, "ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో అమ్మకాలలో ?500 కోట్లను అధిగమించి, కంపెనీ చరిత్రలో మా అత్యధికం-సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించిందని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ అద్భుతమైన ప్రదర్శన ఉత్పత్తి ఆవిష్కరణ మరియు సేంద్రీయ ఉత్పత్తులపై పెరుగుతున్న వినియోగదారుల అవగాహన పట్ల మా నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అధిక-నాణ్యత ఆఫర్‌లను అభివృద్ధి చేయడంపై మా వ్యూహాత్మక దృష్టి, ముఖ్యంగా 'నిమ్బార్క్' బ్రాండ్ కింద, వారి భోజనంలో ప్రామాణికత మరియు రుచిని కోరుకునే ఆరోగ్య స్పృహ వినియోగదారులతో ప్రతిధ్వనించింది."మా ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రజాదరణ నాణ్యత మరియు స్థిరత్వానికి మా అంకితభావానికి నిదర్శనం. ఇంకా, వ్యవసాయ పద్ధతులు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, తద్వారా మా సరఫరా గొలుసును బలోపేతం చేయడం అనే లక్ష్యంతో మా రైతులను శక్తివంతం చేయడానికి మేము అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాము. మేము మార్కెట్ డిమాండ్‌లను అభివృద్ధి చేయడం మరియు స్వీకరించడం కొనసాగిస్తున్నందున, మా వినూత్న విధానం మరింత వృద్ధికి దారితీస్తుందని మరియు అన్ని వాటాదారుల నిరంతర మద్దతుతో వ్యవసాయ-ఆహార రంగంలో అగ్రగామిగా మా స్థానాన్ని పటిష్టం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

# అలరించిన 'బక్కని నర్సింహులు' ప్రసంగం




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కార్యక్రమంలో భాగంగా ప్రసంగించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు తన ప్రసంగంతో అలరించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను కూడా చేయని పనిని తమ్ముడు శంకర్ చేయడం సంతోషంగా ఉందన్నారు. నావల్ల కాదు అనుకుంటే ఏదీ జరగదని.. ప్రయత్నం చేస్తే అన్ని సఫలం అవుతాయని పేర్కొన్నారు. ఒక పేదవాడిగా చదువుకోవడానికి తాను పడ్డ ఇబ్బందుల గురించి తెలిపారు. సంకల్పం ఎలా సహకారం అవుతుందనేది పద్యాల రూపంలో చెప్పి అలరించారు. రాజకీయాల్లో స్వార్థం పెరిగిపోయిందని ఎవ్వరం అందుకు అతీతులం కాదని కానీ నిరుపేద విద్యార్థులు, కష్టాల్లో ఉన్న వారి విషయంలోనైనా మానవత్వంతో ఆలోచించడం ప్రతి నాయకుడు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎవరేమన్నారంటే..1969- 70 దశకంలో నిర్మాణం జరుపుకున్న ఈ పాఠశాలలో తొలి విద్యార్థిని తానేనని మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య తెలిపారు. తెలంగాణ ఉద్యమంతో పాటు, కళాశాల సమస్యలపై పలు పోరాటాలు చేశామన్నారు. ఈ కళాశాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన వీర్లపల్లి వచ్చే విద్యా సంవత్సరం కల్లా దీనిని పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు కూడా తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సీనియర్ నేత నాగేళ్ల గోపాల్ గుప్త మాట్లాడుతూ తొలి దశలో ఇక్కడ కళాశాల ఏర్పాటు కోసం స్వతంత్ర సమరయోధుడు ఎన్.కె రంగారావు తో కలిసి తాను చేసిన కృషిని వివరించారు. ఈ కళాశాలను తిరిగి పునరుద్ధరించాలనుకోవడం అభినందనీయమన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు గంగిరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేకు అందించిన ప్రజా ఎజెండాలో 21 వ అంశంగా పాఠశాల ఆధునీకరణ ఉందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఏకంగా నిర్మాణానికి పూనుకోవడం ప్రశంసనీయమన్నారు. కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ కృష్ణవేణి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల తదితరులు మాట్లాడారు.

## ఎల్లికట్ట దర్గాలో మాజీ ఎమ్మెల్యే

# అంజయ్య యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్సియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మతసామరస్యానికతీతంగా తెలంగాణ ప్రజలు తమ ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తారని, దర్గాలు వరుస ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లు ఉండాలని ఆయన కోరారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను ఉర్సు ఉత్సవాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్ నటరాజన్, నాయకులు లక్ష్మణ్ నాయక్, మన్నే నారాయణ, దేవేందర్ యాదవ్, మొబిన్ గోరి, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నీటిపారుదల శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**చొప్పదండిః అక్టోబర్ 21 ( నవభూమి):** చొప్పదండి మండల కేంద్రంలోని బ్రాహ్మణకుంట (చెరువు) శిఖం భూమి ఆక్రమణల పాలయ్యిందని, రీ సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని ఏ ఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. చెరువు శిఖం భూమికి నీటిపారుదల శాఖలు తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చొప్పదండిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**చొప్పదండిః అక్టోబర్ 21 (నవభూమి) :** చొప్పదండి ఎస్ఐ జి అనూష ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముప్పిడి రాజ్ కుమార్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎంతోమంది రక్తం అందక బాధపడుతున్నారని పేర్కొంటూ రక్తదాతలను అభినందించారు. సేకరించిన 34 యూనిట్ల రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉషారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జైపూర్ మండల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**మంచిర్యాల అక్టోబర్ 21 ( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జైపూర్ తహసీల్దార్ వనజా రెడ్డి మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలు,రోడ్లు,కాలువలు, ఇతరత్రా సమస్యలను ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపురావు, ఎపిఓ వెంకటేశ్వర్లు, ఎపిఎం, డిఈ మిషన్ భగీరథ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు పాల్గొన్నారు.



# శంకర్‌కు వందనం.. దాతలకు అభివందనం..

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితీరుకు ప్రశంసలు
- ప్రముఖుల భారీ విరాళాలు..
- రూ. 5 లక్షల ప్రకటించిన దండువాసు
- 'గోరీ బ్రదర్స్' రూ. 1 లక్ష 8వేల విరాళం అందజేత





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** విద్యార్థుల కరతాళధ్వనులు.. ఉపాధ్యాయుల ఆనందోత్సాహాలు.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. పార్టీలకు అతీతంగా నాయకుల ఆగమనంతో పండుగ వాతావరణం లో షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమి పూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యేలు భీశ్వ కిష్టయ్య, బక్కని నర్సింలు, ప్రతాప్ రెడ్డి, అందె బాబయ్య తదితర ప్రముఖుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పూలతో స్వాగతం పలికారు. పండుగ వాతావరణంలో నిండుగా కార్యక్రమం జరగడం అలరించింది.వందనం.. అభివందనం..ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వందనం.. ఇలాంటి గొప్ప కార్యానికి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతలకు అభివందనం.. అంటూ ఆచార్య కోదండరాం ప్రశంసించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 50బి 60 దశకాలలో ఇలా విరాళాలు పోగుచేసి కళాశాలలో నిర్మించే సంప్రదాయం ఉండేదని ప్రస్తుతం అది కనుమరుగైందని అన్నారు. ఇంతకాలం తర్వాత తిరిగి ఎమ్మెల్యే ఇలాంటి కార్యక్రమానికి పూనుకోవడం అభినీయమన్నారు. ప్రస్తుత సమాజంలో చదువుకు ఎంతో ప్రాధాన్యం ఉందని, మనిషికి గౌరవం తెచ్చేది అక్షరమేనని ఆయన పేర్కొన్నారు. అందుకే అక్షరాల బడిని గుడిగా భావించి ప్రతి ఒక్కరు తమ సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని శంకర్ తనకు చెప్పగానే ఆసక్తితో ఇక్కడికి వచ్చానని, కళాశాల నిర్మాణం పట్ల ప్రతి ఒక్కరూ చూపుతున్న శ్రద్ధ అభినందినీయమని అన్నారు. ఈ కళాశాల నిర్మాణానికి తాను కూడా పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. తుర్రె బాజ్ ఖాన్ లాంటి మహనీయులు చదివిన ఈ ప్రాంతం ఎంతో ఉన్నతమైనదని అన్నారు. ఇంటర్మీడియట్ చదువులు భవిష్యత్తుకు మార్గాలు వేస్తాయని, అలాంటి అక్షరాల కళాశాలకు సేవ చేయడం గొప్ప విషయం అని ప్రశంసించారు.కళాశాల విషయంలో తగ్గేదేలే..ఎలాంటి ఇబ్బందులు వచ్చినా కళాశాల నిర్మాణం విషయంలో తగ్గేదే లేదని, అనుకున్న సమయానికల్లా లక్ష్యాన్ని సాధించి తీరుతామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమైన, స్వతహాగా తానైన విద్య వైద్యం రెండింటికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాధకులలో అతి ముఖ్యమైన ఆచార్య కోదండరాం గారు రావడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఎన్ని కోట్లయినా సరే రాజీ లేకుండా అత్యాధునిక సదుపాయాలతో కళాశాలను నిర్మిస్తామన్నారు. ఎందుకు సహకరించిన దాతలు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా చేపడుతున్న ఈ మంచి కార్యానికి ప్రతి ఒక్కరు తమ సహకారం అందించడం సంతోషకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు గురించి స్పందిస్తూ ఆయన గుడిని బాగు చేస్తుంటే, నేను బడి ని బాగు చేస్తున్నానని ఈ రెండు చాలా గొప్ప కార్యాలని చమత్కరించారు. దాతలు అందించిన వాటిలో రూపాయి కూడా వృధా చేయకుండా కళాశాలను నాణ్యతగా నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.విరాళాల జోరు..ఈ సందర్భంగా కళాశాల నిర్మాణం నిమిత్తం భారీ ఎత్తున విరాళాలు అందించేందుకు పలువురు ముందుకు వచ్చారు. పెంజర్ల గ్రామానికి చెందిన యుగంధర్ రెడ్డి 25 లక్షల ప్రకటించగా, సోమిరెడ్డి నరేందర్ రెడ్డి 6 లక్షలు ప్రకటించారు, న్యాయవాది బసప్ప 5 లక్షలు, దండు వాసు 5 లక్షలు చొప్పున ప్రకటించగా, ఎండి ఖాదర్ గోరి నవాజ్ గోరి బ్రదర్స్ 1, 0, 8000 నగదు రూపాయలను అందించారు. పలబట్ల పాండురంగం కళాశాలలో ఆరో ప్లాంట్ ను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేత ఎండి ఖాదర్ గోరి లక్ష రూపాయల నగదు వేదిక పైన అందించారు. నేతలు చంది తిరుపతిరెడ్డి, కొంకల్ల చెన్నయ్య, బాబర్ ఖాన్, బాలరాజ్ గౌడ్, ఇద్రీస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరులను స్మరించుకోవడం మన బాధ్యత

- బాలానగర్ ఎస్ఐ తిరుపాజి
- విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన బాధ్యత అని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని పోలీసు అమరులను స్మరించుకోవడం మన బాధ్యత అని బాలానగర్ ఎస్ఐ తిరుపాజి పేర్కొన్నారు.సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి మండల ముఖ్య కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించు కుంటామన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలొడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటామన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అన్నారు. శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తున్న పోలీసులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. దేశానికి, సమాజానికి పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం ద్వారా వారి ధైర్యం, శ్రేయోభిలాషతను గౌరవిస్తున్నామని అన్నారు. అమరవీరుల త్యాగాలు భారతదేశం కోసం ఇచ్చిన అత్యున్నత సేవల కిందకు వస్తాయని, వారి స్ఫూర్తిని ప్రతి ఒక్కరం మదిలో దాచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీసులు సమాజంలో శాంతి భద్రతలు నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారి త్యాగాల స్మరణే మన బాధ్యత అని ఆయన సూచించారు.



# భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం ఉర్సు ఉత్సవాలు

### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

### హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్ఫియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు





**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** మతసామరస్యానికి, సమాజంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా ఉర్సు ఉత్సవాలు నిలుస్తాయని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఫరూక్నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్ఫియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మాట్లాడారు. దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా బాబాకు గంధం సమర్పించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా దర్గా కమిటీ సభ్యులు మౌలిక వసతులు కల్పించారని, వారు పనితీరు ఆదర్శనీయమని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలికట్ట గ్రామమాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు అశోక్ గౌడ్, దర్గా ఉర్సు నిర్వాహకులు అన్వర్, అజ్జు, అబ్బు, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్ నగర్ పట్టణంలోని స్వగృహంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గందే సురేష్ ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు సంఘటితంగా ముందుకు సాగాలని కోరారు .తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గందె సురేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. ఆర్యవైశ్యులు, కచ్చితంగా అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంగనూరి విశ్వం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పలపట్ల మోహన్ రావు ,గజవాడ వెంకటేష్ , బెజగం రమేష్ ,లష్కర్ కుమార్, పెద్ది రామ్మోహన్, ఎం సాని‌శ్రీనివాస్, మలిపెద్ది శ్రీనివాస్, వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# సామాజిక మార్పుకు కీలకం ‘విద్య’

- తుర్రె బాజ్ ఖాన్ పోరాట గడ్డలో “వీర్లపల్లి శంకర్” సాహసం
- తెలుగుదేశం, సిపిఎం, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతల హాజరు
- చదువుతూనే సామాజిక గౌరవం
- విద్య అంగడి సరుకు కావద్దు




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** సమాజంలో మార్పుకు విద్య తోడ్పాటు అందిస్తుందని, సామాజిక గౌరవం లభిస్తుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన అత్యాధునిక భవనానికి దాతల సహకారంతో సుమారు రూ. 10 కోట్ల అంచనాలతో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం అదేవిధంగా స్థానిక మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, భీశ్వ కిష్టయ్య, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు నాగిళ్ల గోపాల్ గుప్తా, యాదవ చారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, హిందు వాహిని నాయకులు చెట్ల వెంకటేష్, టిఆర్ఎస్ నేతలు యుగంధర్, చెట్ల నర్సింలు, శేఖర్ వ్యాపారస్తులు పొలబట్ల పాండురంగయ్య, దండు వాసు, నాగలింగం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ నేతలు మహ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతి రెడ్డి, రఘు, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, ధంగు శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు కృష్ణవేణి, లత శ్రీశైలం గౌడ్, శ్రావణి జమృత్ ఖాన్, సరిత యాదగిరి, వర్ష ఐటిఐ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్సీ కోదండరాం ప్రసంగిస్తూ.. చదువుతూనే సమాజంలో గౌరవం లభిస్తుందని అన్నారు. చదవకపోతే అరేయ్ రాములు.. ఒరే రాములు అంటూ సంభోదిస్తారని చదువుకున్నవాడిని సార్ అంటూ సమాజం గౌరవిస్తుందని ఉదహరించారు. చదువుకున్న గొప్పతనం అదేనని అందుకే విద్యకు ఎవరైనా సరే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. దురదృష్టవశాత్తు సమాజంలో నేడు విద్య అంగడి సరుకు అయిందని అలా జరుగోద్దని అన్నారు. విద్యకు పెద్దపీట వేసిన నాడే సమాజంలో మార్పు లభిస్తుందని అన్నారు. అన్నింటికీ విద్య ముఖ్యమని అన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ జంక్షన్ బాక్స్ లాంటిదని అన్నారు. షాద్ నగర్ పట్టణంలో దాతల సహకారంతో దాదాపు పదికోట్ల రూపాయల అంచనాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప మనసున్న దాతలకు ఈ కార్యక్రమం కోసం ముందుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రొఫెసర్ కోదండరాం అభినందించారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తలపెట్టిన ఈ కార్యక్రమం ఓ బృహత్తర యజ్ఞం లాంటిదని కొనియాడారు. దీనికి ధనవంతు సహకారం అందిస్తానని అన్నారు. సమాజంలో రాజకీయంపరంగా ఇది ఒక కొత్త వరవడి అని అన్నారు. ఎంతసేపు నా ఇల్లు నా పిల్లలు అంటూ వ్యక్తిగతంగా ఆలోచించే ఈ రోజుల్లో సమాజం కోసం పరితపించే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇలాంటి వారు చాలా అరుదని కొనియాడారు. తుర్రె బాజ్ ఖాన్ పోరాట పటిమ గడ్డ ఇది బ్రిటీషర్ల తొత్తులైన రాజులు, నవాబులు, సంస్థానాధీశులపై తిరుగుబాటు చేసిన యోధుడు, ప్రముఖ విప్లవకారుడు తుర్రేబాజ్ ఖాన్ పోరాట పటిమ గావించిన షాద్ నగర్ నియోజకవర్గంలో మరోమారు మనకి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన పట్టుదల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లో కనిపించిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రస్తావించడం విశేషం. కళాశాల భవన శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ జ్వాలలు ఉత్తర భారతదేశంలో రగిలినప్పటికీ, అవి అక్కడికే పరిమితం కాలేదు. బానిస బంధనాల నుండి మాతృభూమిని విముక్తం చేయాలని ప్రజానీకంలో పెల్లుబికిన బలమైన కాంక్షకు జాతి, మతం, కులం, భాషలు, ఆచార సంప్రదాయాలు, ప్రాంతాలు అడ్డుగోడలు కాలేకపోయాయి. ఆయా ప్రాంతాలలోని బ్రిటీషర్ల తొత్తులైన రాజులు, నవాబులు, సంస్థానాధీశులు కూడా తిరుగుబాటును నిలువరించలేక పోయారు. ఉప్పెనలా ఉవ్వెత్తున ఎగిసిన తిరుగుబాటును ఆపడం ఆనాడు ఎవరి తరం కాలేదు. చివరకు ఉరి కొయ్యలు, చెరసాలలు కూడా స్వేచ్ఛాపిపాసువులను ఆపలేక పోయాయి. ఆధునిక ఆయుధాలు కలిగి, అపారమైన సైనిక బలగాలున్న బ్రిటీష్ పాలకులను ఎదుర్కోవడం ఆత్మహత్యాసదృశ్యం కాగలదని స్పష్టంగా తెలుసు. పోరుబాటలో మరణం తథ్యమన్న చేదు నిజం తెలిసి కూడా పరాయిపాలకులను తరిమి కొట్టేందుకు తుర్రె బాజ్ ఖాన్ నడుం కట్టారు. ఆయుధం చేతపట్టి కదన రంగాన అరివీర భయంకరులై పోరాడి అమరులయ్యారు. ఆ కోవకు చెందిన యోధులలో పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ ఒకరని అలాంటి గడ్డపై విద్య పరంగా ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” లాంటివారు భవిష్యత్తు తరాలకు విద్యను ఇలాంటి స్వార్థం లేకుండా అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, బిశ్వ కిష్టయ్య, మాజీ జడ్పీటీసీలు మామిడి శ్యామసుందర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కందివనం సూర్యప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశినాథ్ రెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న, కౌన్సిలర్స్ అగ్గనూరు విశాల విశ్వం, పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, సరిత యాదగిరి యాదవ్, కృష్ణ వేణి, శ్రావణి, రాయికల్ శ్రీనివాస్,సర్వర్ పాషా, పట్టణ పుర ప్రముఖులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, యాదవ చారి,కాంగ్రెస్ పార్టీ నేతలు చెంది తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, రఘు నాయక్, అగ్గనూరు విశ్వం,బాలరాజు గౌడ్,చల్ల శ్రీకాంత్ రెడ్డి, గూడా వీరేష్, హరినాథ్ రెడ్డి, ఆగిర్యాల కృష్ణ రెడ్డి, జగదీష్ అప్ప,చెన్నయ్య, జమృత్ ఖాన్,అగ్గనూరు బస్వం, విజయ్ కుమార్ రెడ్డి,దంగు శ్రీనివాస్,గంగన్న గూడా దామోదర్ రెడ్డి,కట్ట వెంకటేష్ గౌడ్, ఆగిర్ రవి కుమార్ గుప్తా, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి,రఘుమ రెడ్డి, ఖాదర్ గోరి, కేకే కృష్ణ, జాంగారి రవి, అక్రమ్,తోకల దామోదర్ రెడ్డి,నర్సింహా రెడ్డి,నవజ్ గోరి, ఖాదీర్,దిలీప్ కుమార్, లింగారెడ్డి గూడా అశోక్, సీతారాం,జాంగారి జంగయ్య, డాకం మనీష్, అనిమి గణేష్ గౌడ్,సింగపగ అనిల్,సింగారం దర్శన్,బి ఆర్ ఎస్ నేతలు యుగేందర్, చెట్ల నర్సింహులు, పిల్లి శేఖర్,బీజేపీ నేతలు అందే బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి, వంశీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నేతలు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, లింగారం కుమార్ గౌడ్, అనంతయ్య, రిటైర్డ్ తహసీల్దార్ సరపు జగదీశ్వర్, నేతలు సిపిఎం రాజు, తెలంగాణ విద్యావంతుల వేదిక టిజీ శ్రీనివాస్, శ్రీనివాస్ రాజు, అర్జునప్ప,సురేష్ కుమార్, క్రాంతి కుమార్, దండు వాసు, జగదీష్ శర్మ, మోముల వినోద్ కుమార్, వనగా రౌత్ విశ్వనాథ్,యువసత్తా లక్ష్మన్, గంగిరెడ్డి నందిగామ సురేష్ పాల్గొన్నారు.





# గున్న భీమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :**ఎలికట్ట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గున్న భీమయ్య యాదవ్ కుమారుడు గున్న మల్లేష్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలికట్టలోని వారి నివాసానికి వెళ్లి గున్న మల్లేష్ పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం గున్న భీమయ్యను పరామర్శించారు. గున్న భీమయ్యను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు అగ్గనురు విశ్వం, కట్ట వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నీలమ్మ (58) అనారోగ్యంతో బాధపడతు అకస్మాత్తుగా మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, మాలగల చంద్రయ్య, కావాలి రాజు, పోలేపల్లి నర్సిములు, నర్సింగరావు, మాజీ వార్డ్ మెంబెర్ కాకర్జలా నర్సిములు, కాకర్జలా సత్యం, పోలేపల్లి చంద్రయ్య, బుర్ర అనిల్ కుమార్, యం. నర్సిములు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గుర్రంకాడి రవి, బి ఆర్ యస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ద్యాప నిఖిల్ రెడ్డి

**కల్వకుర్తి,ఊర్కొండఅక్టోబర్ 21,(నవభూమి న్యూస్ ప్రతినిధి):**-ఊర్కొండ మండలం బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ"5000 రూపాయలు అందజేశారు. మృతుడు కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న రకం ధాన్యాన్ని కొలతల పేరుతో రైతులను

# అయోమయానికి గురి చేయొద్దు

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ నవభూమి:** రైతుల పండించిన ధాన్యాన్ని ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నాడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని కొల్చారం, అంసానిపల్లి, వెంకటాపూర్, పొతంశెట్టిపల్లి, వరిగుంతం, చిన్న ఘనపూర్, సంగాయిపేట, రంగంపేట , ఎనగండ్ల గ్రామాలలో పిఎసిఎస్, ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను కలుగజేయాలని అధికారులకు సూచించారు వర్షాలు పడే ప్రభావం ఉన్నందున ధాన్యాన్ని రైస్ వీళ్లకు తరలించేందుకు ఆలస్యం చేయకుండా . ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించి డబ్బులను రైతుల అకౌంట్లో త్వరగా వచ్చే విధంగా చూడాలని సన్న, దొడ్డు రకం ధాన్యానికి, ఎటువంటి షరతులు లేకుండా క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను తప్పనిసరిగా ఇవ్వాలని సన్నధాన్యాన్నికి ఇచ్చే 500 బోనస్ ను కొలతల పేరుతో రైతులను అయోమయానికి గురి చేయొద్దని మునుపెన్నడూ లేని విధంగా షరతుల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టద్దని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా,యువత అధ్యక్షులు సంతోష్ రావు,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్, మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్, మాజీ ఎంపీపీ మంజుల కాశినాథ్, నరేందర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్





వైస్ చైర్మన్ ఇంద్ర సేనారెడ్డి, వేమారెడ్డి, ముత్యం ప్రవీణ్ , సొసైటీ చైర్మన్ లు నాగురి మనోహర్, రాములు,రవితేజ రెడ్డి,గౌరీశంకర్,మాజీ సర్పంచ్ లు రాజగౌడ్, నెల్లి కిష్టయ్య,మాధవి శ్రీశైలం,సందీప్,మంజుల సత్యనారాయణ గౌడ్,సాయినిసిద్దిరాములు,యాదయ్య ,యాదగౌడ్, ఎండుగుల కృష్ణ దుర్గ ప్రసాద్ గౌడ్ చౌరిగారి చిన్న రాములు, రంగారెడ్డి, శ్రీను , సాయిని రాజేష్,వెంకటేష్, ఆంజనేయులు,ఆరే రవీందర్ రావు, రత్నయ్య,దుర్గేష్,అశోక్,చెన్నయ్య,మురళిగౌడ్,జగన్,నర్సిములు,వినోద్, నవీన్,హరిచంద్, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, సీఈవోలు కృష్ణ, నవీన్, కృష్ణ, ఆంజనేయులు, ఐ కే పి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు

- స్పందించి మిషన్తో పిచ్చి మొక్కలను తొలగించిన టీకు నాయక్
- వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం

**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** వర్షాకాలం కావడంతో నర్సింగ్ నాయక్ తండా గ్రామం నుంచి రాజాపూర్ మండల కేంద్రం వరకు ఉన్న మట్టి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. ఎవరు పట్టించుకోకపోవడంతో నర్సింగ్ తాండకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమన్యు యువసేన సభ్యులు టీకు నాయక్ స్పందించి ముందుకు వచ్చారు. సోమవారం పిచ్చి మొక్కలను తొలగించే మిషన్ తో శేఖర్ తోట నుంచి గుండంబాయ్ వరకు ఉన్న రోడ్డు మార్గంలో తొలగించడం జరిగిందని తెలిపారు. కారు, బైక్ ఇతర వాహనాలు క్రాసింగ్ కావడానికి ఇబ్బందిగా ఉందని, మొక్కలు అడ్డుగా రావడంతో ఎప్పుడూ ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. గ్రామస్తుల ఇబ్బందులను చూడలేక గత మూడు రోజుల నుండి తండాకు చెందిన మరో యువకుడు సంతోష్ తో కలిసి సొంత డబ్బులతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చూడడం జరిగిందన్నారు. గతంలో కూడా ఎవరు పట్టించుకోకపోవడంతో తానే స్వయంగా స్పందించి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. రహదారి గుండా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించినందుకు టీకు నాయక్, సంతోష్



నాయక్ లను పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించిన కౌడిపల్లి ఎస్సై

- టిపిసీసీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు
- మెడికల్ యూనియన్ అధ్యక్షుడు ఎం సందీప్ కుమార్

**కౌడిపల్లి (నవభూమి)** అమరవీరుల దినోత్సవం సందర్భంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో అమరవీరుల స్థూపానికి చిత్రపటానికి పూలమాలరేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా కౌడిపల్లి ఎస్సై పిలుపుమేరకు కౌడిపల్లి మండల మెడికల్ యూనియన్ అధ్యక్షుడు ఎం.సందీప్ కుమార్ వారితోపాటు టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు యువకులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగానికి వెలకట్టలేమని కొనియాడారు అనంతరం రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు కానిస్టేబుల్ భాగయ్య, శేఖర్, అనిల్, శ్రీకాంత్ భైరవ్ పలువురు యువకులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు



## ప్రత్యేక ఇసుక రిచ్ కేటాయించి ఉపాధి కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కి 11 గ్రామాల ట్రాక్టర్ యజమానుల విజ్ఞప్తి



**మంచిర్యాల అక్టోబర్21 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని 11 గ్రామాల ట్రాక్టర్ యజమానులు ప్రత్యేక ఇసుక రీచ్ కేటాయించి ఉపాధి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ... మండల కేంద్రంలో గొల్లవాగు కలదు. ఈ వాగు యొక్క ప్రవాహం అటవీ ప్రాంతం గుండా ప్రవహిస్తున్నందున ఇసుక తీసుకోవడానికి ఎలాంటి అనుమతులు లేవు కానీ మండలానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో సుద్దాల వాగు మరియు 20 కిలో మీటర్ల దూరంలో గోదావరి నది ఉన్నది. మండలంలో అనుమతులు కలిగిన ఇసుక రీచ్ లు లేకపోవడంతో ట్రాక్టర్ యజమానులు ఉపాధి కోల్పోతున్నారు. కావున ఇతర మండలాల ట్రాక్టర్లతో కలిపి సీరియల్ నెంబర్ కేటాయించి మండలంలోని ట్రాక్టర్ యజమానులకు ఉపాధి కల్పించాలన్నారు. సుద్దాల వాగు లేదా గోదావరి నదిలో మండలానికి ప్రత్యేక ప్రభుత్వ ఇసుక రీచ్ లు కేటాయించి, మండల ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెచ్చి ట్రాక్టర్ యాజమానులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

## భీమారంలో తొలి మహిళ ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ




**మంచిర్యాల అక్టోబర్ 21 ( నవభూమి):** భీమారం మండలం నూతన ఎస్సైగా "కే. శ్వేత" బాధ్యతలు స్వీకరించారు. భీమారం మండలం పోలీస్ స్టేషన్ ప్రారంభం నుండి తొలి మహిళా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించడం విశేషం. అనంతరం స్టేషన్ సిబ్బంది వారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కే.శ్వేత మాట్లాడుతూ... మండలంలో శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్ బృంగిఆనంద్ కుమార్

**కల్వకుర్తి,అక్టోబర్ 21,(నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి):**–నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనిలోమందుల ఒంటెద్దు చిన్న సాయిలు అనారోగ్యం తో మరణించడం జరిగింది. కాలనీవాసుల ద్వారా మరణించిన విషయం తెలుసుకున్నమాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మృతుని కుటుంబాన్ని ఓదార్చిప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.4000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది కార్యక్రమం లోమందుల సంఘం నాయకులు ఒంటెద్దు ఈశ్వరయ్య,జనార్దన్.మాజీ కౌన్సిలర్లు మబ్బు రామరాజు.చిత్తరి శ్రీనివాసులు.పాల్గొన్నారు



# పట్టుదలకు పేదరికం అడ్డుకాదు!

- ఎందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన పసునూరి జాషువా
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివి గెజిటెడ్ ఉద్యోగం!





**హైదరాబాదా అక్టోబర్ 21 నవభూమి** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు అన్నట్లు కడు బీదరికంలోనూ పట్టుదలతో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివి, గెజిటెడ్ ప్రభుత్వ కొలువు సాధించిన పసునూరి జాషువా పట్టుదల ముందు పేదరికం చిన్న బోయింది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామానికి చెందిన పసునూరి యేసన్నా – సువార్తమ్మ దంపతుల ఐదుగురు సంతానంలో జాషువా చిన్న కుమారుడు. తల్లి తండ్రులు తమ బీదరికం వలన ప్రైవేటు పాఠశాలలో చదివించే స్తోమత లేక, తమ స్వగ్రామం షాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి వరకు, 5 నుండి 10వ తరగతి వరకు కొడంగల్ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో, పాఠశాల విద్యను చదివించారు. పాలిసెట్ ర్యాంకు ద్వారా హైదరాబాద్ రామంతాపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు పూర్తి చేసిన జాషువా, ఈసెట్ ర్యాంక్ తో ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా హైదరాబాద్ ఎంజిఐటి లో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. గేట్ స్కోరు ద్వారా సీవీఆర్ కాలేజీ లో ఎంటెక్ పీజీ కూడా పూర్తి చేసిన జాషువా ఇటీవల విడుదలైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఫలితాలలో తమ ప్రక్కనే ఉన్న వనపర్తి జిల్లా పెబ్బేరు ఇరిగేషన్ సర్కిల్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉద్యోగంలో చేరిన జాషువా ను శభాష్ అంటూ పలువురు కొనియాడుతున్నారు. పసునూరి యేసన్నా కొడుకు జాషువా కాస్త, జాషువా నా కుమారుడే అని తండ్రి గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగిన కుమారుడు రాబోయే తరం విద్యార్థులకు స్ఫూర్తి గా నిలిచాడు.

# వాజేడులో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

- రైతు వేదికలో సమస్యలు అడిగి తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- పలు గ్రామ పంచాయతీలో ప్రజా పాలన







**వాజేడు అక్టోబర్ 21 నవభూమి:–** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో పలు గ్రామపంచాయతీలో సోమవారం రైతు వేదిక ప్రజా పాలనలో భాగంగా ప్రజల సమస్యలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య లేకుండా చూస్తానని. పేరూరులో నాలుగు సిసి రోడ్లు ఏర్పాటు చేశామని దీపావళి తర్వాత శంకుస్థాపన చేసి పనులు పూర్తయ్యేలా చూస్తామని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూర్ చేస్తామని,అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు అందేలా చేస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మొండికుంట ప్రాజెక్టు పై మంత్రి సీతక్క తో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేకు ప్రజా పాలనలో సమస్యల వినతి పత్రం అందజేత. పేరూరులో బస్సు సౌకర్యం కల్పించాలి భద్రాచలం టు పేరూరు, వరంగల్ టు పేరూరు,బస్సు సౌకర్యం కల్పించాలి పేరూరు నుండి వాజేడు కాలేజీకి వెళ్లాలంటే విద్యార్థులు, బ్యాంకులకు వెళ్లాలంటే రైతులు, డ్వాక్రామహిళలు, తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు తెలిపారు. గ్రామలలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి. ప్రాథమిక వైద్యశాలలో వైద్య పరికరాలు సిబ్బందికి క్వార్టర్స్ ఏర్పాటు చేయాలి. గ్రంథాలయం ఏర్పాటు చేయాలి. ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు రోడ్డు ఏర్పాటు చేసి గ్రావెల్స్ పోయాలని, పేరూరు సెంటర్ నుండి పంట పొలాల్లో ఉన్న రేఖలమ్మ గుడి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు భద్రాచలం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పలు గ్రామ ప్రజలు, రెవిన్యూ అధికారులు,విద్యుత్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సెక్రెటర్, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గెస్టు లెక్చరర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదానందం గౌడు

**పదవితో నా బాధ్యత మరింత పెరిగింది**

**1654 మంది అతిథి అధ్యాపకుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేస్తా**

**నాకు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తా:ఐల సదానందం గౌడ్**



**కల్వకుర్తి,అక్టోబర్ 21,(నవభూమి ప్రతినిధి):–** తెలంగాణ రాష్ట్ర అతిథి ఆధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉమ్మడి పాలమూరు జిల్లా కల్వకుర్తి కి చెందిన అయిల్ సదానందం గౌడుని రాష్ట్ర కమిటీ మీటింగ్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గెస్టు లెక్చరర్స్ సంఘం (1145)గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి నాంపల్లి జిజేఎల్ ఆఫీసులో ప్రకటించారు.ఉన్నత విద్యావంతుడు,తెలంగాణ ఉద్యమ నేత, అధ్యాపకుల హక్కుల కోసం గత 10 ఏండ్లుగా నిరంతరం అంకితభావంతో కష్టపడుతున్న సదానందం గౌడు ని వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం న్యాయమైందని డాక్టర్ మధుసూదన్ రెడ్డిపేర్కొన్నారు.ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ,ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని ఎదిగిన కొద్ది ఒదిగి ఉంటు 1654 మంది అతిథి అధ్యాపకుల కుటుంబాలకు న్యాయం జరిగే విదంగా పని చేస్తానన్నారు.నా మీద నమ్మకంతో గెస్టు లెక్చరర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాధ్యతనుఅప్పగించిన డాక్టర్ మధుసూదన్ రెడ్డి కి,రాష్ట్ర అధ్యక్షులుయాకూబ్ పాషాకి,ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ కి,రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు భీమేష్,బాల్ రాజ్ కి సదానందం హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాలవికాస, కాఫేడ్ సహకారంతో చేతి పంపు ఏర్పాటు

**చేతి పంపును ప్రారంభించిన వాజేడు ఎంఈఓ వెంకటేశ్వరావు**



**వాజేడు అక్టోబర్ 21 నవభూమి :–**బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ వరంగల్ మరియు కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వెంకటాపూరం వారి సంయుక్త అధ్వర్యంలో సోమవారం వాజేడు మండల కేంద్రం ఎంపీపీ ఎస్ పాఠశాలలో బోర్ వెల్స్ వేశారు.మంచినీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకున్న కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ సంస్థ వారు బాలవికాస వారికి తెలియజేశారు.బాలవికాస కోఆర్డినేటర్ ప్రశాంత్ మాట్లాడుతూ కెనడా దేశంలోని పేరన్ వుడ్ పాఠశాల విద్యార్థుల సహకరంతో ఈ బోర్ వేల్ వేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి మంచినీటి చేతి పంపును ప్రారంభించారు.విద్యార్థులకు కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వారికి బాల వికాస స్వచ్ఛంద సేవ సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సునీత,బాలవికాస సంస్థ కోఆర్డినేటర్ ప్రశాంత్,కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు,వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేటాయింపుదారులలో ఎఫ్ఐఐ ల యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్,

# నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్


**హైదరాబాద్‌; 21 అక్టోబర్ (నవభూమి):** ప్రఖ్యాత ఓఈఎం ల కోసం విస్తృత శ్రేణి విశ్వసనీయ మరియు అధిక–నాణ్యత ఆటోమోటివ్ విడిభాగాల తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉన్న ప్రముఖ ప్లేయర్ పావ్నా ఇండస్ట్రీస్ లిమిటెడ్, 410.81 కోట్ల రూపాయల వరకు నిధులను సమీకరించడానికి బోర్డు ఆమోదించినట్లు ప్రకటించింది. కన్వర్టిబుల్ వారెంట్ల యొక్క ప్రాధాన్యతా సంచిక, వాటాదారులు మరియు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి, వర్తించవచ్చు. ప్రతిపాదిత కేటాయింపుల్లో ఎఫ్ఐఐ లు యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, నెక్స్‌పాక్ట్ లిమిటెడ్, నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్ విసిసి, ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ ఎఫ్ సి సి, ఎ.జీ డైనమిక్ ఫండ్స్ లిమిటెడ్.పావ్నా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, భారీ మరియు తేలికపాటి వాణిజ్య వాహనాలు మరియు ఆఫ్–రోడ్ వాహనాలతో సహా వివిధ వాహన విభాగాలకు సేవలందిస్తున్న ప్రసిద్ధ ఓఈఎం ల కోసం విశ్వసనీయమైన మరియు అధిక నాణ్యత గల ఆటోమోటివ్ విడిభాగాల విస్తృత శ్రేణిని తయారు చేసే వ్యాపారంలో నిమగ్నమై ఉంది. పౌన్న అనేది దక్షిణాసియా ఆటోమోటివ్ పరిశ్రమలో బాగా స్థిరపడిన సంస్థ, ఆవిష్కరణ, సాంకేతికత, తయారీ మరియు మార్కెట్ నాయకత్వం యొక్క సుదీర్ఘ చరిత్ర 50 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉంది.కంపెనీ అలీగఢ్ (ఉత్తరప్రదేశ్), ఔరంగాబాద్ (మహారాష్ట్ర), మరియు పంత్‌నగర్ (ఉత్తరాఖండ్)లో వ్యూహాత్మకంగా దాని అత్యాధునిక తయారీ ప్లాంట్‌లను కలిగి ఉంది. ఈ ప్లాంట్లు దాని ఓఈఎం కస్టమర్ల ప్లాంట్‌లకు సమీపంలో ఉన్నాయి, వాటి అవసరాలకు ఎక్కువ పరస్పర చర్య మరియు సమయానుకూల ప్రతిస్పందనను అనుమతిస్తుంది. ఇది ఇగ్నిషన్ స్విచ్‌లు, ఫ్యూయల్ ట్యాంక్ క్యాప్స్, లాచెస్, ఆటో లాక్‌లు, స్విచ్‌లు, ఆయిల్ పంప్, థ్రొటెల్ బాడీ, ఫ్యూయల్ కాక్స్, , కాస్టింగ్ కాంపోనెంట్స్ మరియు మరిన్నింటిని కలిగి ఉన్న విభిన్న శ్రేణి ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను కూడా కలిగి ఉంది.

## సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు

# బాల్య వివాహాల నిషేధం

- బాల్య వివాహాల నిర్మూలనలో కార్యక్రమాలలో అశ్రీత ఎన్జీవో ముందుంటుంది
- ఈ తీర్పును స్వాగతిస్తూన్నాం ఆశ్రీత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజ

**నవభూమి న్యూస్ ప్రతినిధి,అక్టోబర్ 21/ రాజేంద్ర నగర్:–**సుప్రీం కోర్టు ఇటీవల బాల్యవివాహాలపై ఒక చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది, ఇందులో బాల్యవివాహాలు పిల్లల హక్కులను హరిస్తాయని, తద్వారా వారు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కోల్పోతారని స్పష్టం చేసింది.ఈ పిటిషన్‌ను 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా'(సిఎంఎఫ్ఐ) ఉద్యమానికి చెందిన ఎన్ ఓ సేవా మరియు కార్యకర్త నిర్మల్ గోరానా సమర్పించారు. అశ్రిత సంస్థ ఈ తీర్పుకు కృతజ్ఞతలు తెలుపుతూ, 2030 నాటికి భారత్ బాల్యవివాహాల నుండి విముక్తి పొందేందుకు ఇది సహాయపడుతుందని అభిప్రాయపడింది. సిఎంఎఫ్ఐ 200 పైగా ఎన్జీఓలతో కూడిన సమ్మిళిత కూటమిగా 2023–24లో 1,20,000 కంటే ఎక్కువ బాల్యవివాహాలను అడ్డుకుంది మరియు 50,000 'బాల్యవివాహం రహిత గ్రామాలు'ని స్థాపించింది.సుప్రీం కోర్టు తీర్పులో, ప్రభుత్వాలు బాల్యవివాహ నిషేధ చట్టం (%ూజహీూ%) 2006 అమలుకు నివారణ–రక్షణ శిక్షణ వ్యూహాన్ని అనుసరించాలనే సూచన ఇవ్వబడింది. అంతేకాకుండా,పాఠశాలలు, మతసంస్థలు, మరియు పంచాయతీలు బాల్యవివాహంపై అవగాహన సృష్టించడంలో ప్రధానంగా బాధ్యత వహించాలని తీర్పులో పేర్కొంది.చీఫ్ జస్టిస్ డి.యు.చంద్రచూడ్, జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఈ తీర్పును ఉచ్చరించారు.వారు చట్టం విజయవంతంగా అమలయ్యేందుకు మల్టీ–సెక్టోరల్ సమన్వయం అవసరమని, అలాగే చట్ట అమలుకు సంబంధిత అధికారులకు శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ తీర్పును స్వాగతిస్తూ అశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్.నాగరాజ అన్నారు,"ఈ తీర్పు మాకు ఎంతో ముఖ్యమైనది.రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు చూపించిన ప్రగతిని ప్రశంసిస్తున్నాము."సిఎంఎఫ్ఐ వ్యవస్థాపకుడు భువన్ రిభు ఈ తీర్పు భారతదేశంలో బాల్యవివాహ నిర్మూలనలో ముందున్నట్లుగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక తీర్పు, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజంలో ప్రతిస్పందన కలిగించేందుకు దోహదపడాలని ఆశిస్తున్నాము.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో అశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ, కోఆర్డినేటర్ వి.పర్వతాలు, ఫైనాన్స్ మేనేజర్ వెంకటేష్, మెరిన హెల్లేన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.





# రెండేళ్లయిన రోడ్డు పోయట్లే

- నాలుగు పంచాయతీలకు ఈ దారే ఆధారువు
- వరుస ప్రమాదాలకు కేంద్రంగా గురుమెళ్ళ రోడ్డు
- పట్టించుకోని పాలకులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

**బయ్యారం-నవభూమి:** పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన బయ్యారం మండల కేంద్రంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజలకు సరైన రోడ్ల సౌకర్యం లేక ఎన్నో ఏండ్ల నుంచి ఇబ్బంది పడుతున్నారు వారిని ఆకర్షించేందుకు గత ప్రభుత్వం ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బయ్యారం మండల పరిధిలోని చోక్ల తండా నుంచి గురుమేల్లకు బీటీ రోడ్డు మంజూరు చేశారు. కానీ అది కంకరకే పరిమితం అయిందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కేవలం ప్రజలను ప్రజల ఓట్లను ఆకర్షించేందుకే రోడ్లు పోస్తున్నట్టు కలరింగ్ ఇచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నారని బాలాజీ పేట గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కంకర పోసి రెండు సంవత్సరాలు అయినా ఏ ఒక్క అధికారి కానీ, ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కానీ ఈ రోడ్డును సందర్శించి పూర్తిస్థాయిలో పనులను చేపట్టకపోవడం గమనించాల్సిన విషయమని వారన్నారు. చోక్ల తండా నుండి గురుమళ్ళే పంచాయతీ వరకు కలుపుకొని 4 పంచాయతీలకు ఇదే ప్రధాన రహదారిగా ఉందని నిత్యం ప్రజలు ఏదో ఒక పనిమీద ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాల్సి ఉంటుందని, విద్యార్థులు తమ పాఠశాలకు రైతులు తమ పొలాలకు ప్రజలు వివిధ అవసరాల కోసం మండల కేంద్రానికి పోవడానికి ఈ నాలుగు పంచాయతీలకు ఇదే ప్రధాన రహదారిగా ఉండటం వల్ల ప్రజలు ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు కంకర రోడ్డు మీద ప్రయాణం చేయక నరకయాతన అనుభవిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇదిలా ఉంటే పోసిన కంకర మొత్తం వర్షాలకు పైకి లేచి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందికరంగా మారిందని కొన్ని సందర్భాలలో పలు ప్రమాదాలు జరిగి మరణాలు కూడా సంభవించాయని, భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉందని ఆవేదనా చెందారు. ఈ రోడ్డుని త్వరత గతిన పూర్తి చేయకపోతే మరి ఇంకెన్నో ప్రమాదాల గురికావాల్సి వచ్చి చాలా ప్రాణాలను కోల్పోతామేమో అనే భయాందోళనలో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రెండేళ్ల క్రితం పోసిన ఈ కంకరను పూర్తిస్థాయిలో పనులు చేపట్టి ప్రజలకు నాణ్యమైన రోడ్డున అందించాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారి ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉందని, తమ ఓటును ఎలా వినియోగించుకోవాలో మాకు తెలుసని అలాంటి సందర్భాలు రాకుండా ప్రభుత్వాలు అధికారులు ఈ రోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్లపనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు..







# ఎండి హుస్సేన్‌కు ఎల్ఓసి అందిస్తున్న మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



**కల్వకుర్తి,(కడ్తాల్),అక్టోబర్ 21,(నవభూమి ప్రతినిధి):**-కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన మహమ్మద్ హుస్సేన్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆర్థిక భారం ఎక్కువైనందున మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చొరవతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నీ ఆశ్రయించారు.దీంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో హుస్సేన్ కుటుంబానికి ఎల్ఓసి క్రింద 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.దీంతో సోమవారం రోజు నిమ్స్ హాస్పిటల్ లో మాజీ సర్పంచ్ లాలికోట భారతమ్మ నరసింహ గౌడ్ తో కలిసి హుస్సేన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి ప్రొసిడింగ్ ని అందించడం జరిగింది.

# చివరి బతుకమ్మకు వీడ్కోలు పలికిన నగర యువతి



**హైదరాబాద్ 21 అక్టోబర్ (నవభూమి):** దసరా వచ్చిందంటే చాలు దేశవ్యాప్తంగా సంబరాలలో ప్రజలు మునిగి తేలుతారు. వివిధ ప్రాంతాలవారీగా పండుగ చేసుకోవడంలో అనేక ప్రత్యేకతలు ఉంటాయి. అటువంటి ఆచార సంప్రదాయాల్లో భాగంగా తెలంగాణలో దసరా పండుగ రోజుల్లో పూలను అందంగా పేర్చి బతుకమ్మ పేరుతో చిన్న పెద్ద ధనిక బీద తారతమ్యం లేకుండా మహిళలంతా బతుకమ్మ పేరుతో అమ్మవారికి పూజలు చేస్తారు. పండుగ నెల మొత్తం సాగే బతుకమ్మ సంబరాలు వివిధ రకాలుగా నిర్వహించుకుని మహిళలు మురిసిపోతారు. నగరానికి చెందిన యువతి కాంగ్రెస్ కార్యకర్త డి స్వర్ణ తాను ఎంతో భక్తి భావంతో పూజించిన బతుకమ్మను విడవడానికి ఈరోజు ఉదయం ఏర్పాటు చేసుకున్నారు.

# దేవాలయాల నూతన రహదారిపై కలెక్టరుకు వినతి

**చొప్పదండి ,అక్టోబర్ 21 ( నవభూమి):** చొప్పదండి లోని శివాలయం తదితర దేవాలయాలకు నూతన రహదారి కోసం పాతదారి సర్వే జరిపించాలని సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకుడు చీకట్ల లక్ష్మయ్య సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. చొప్పదండిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి హాజరైన కలెక్టర్కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. కాగా దీనిపై స్పందించిన కలెక్టర్ నవీన్ కుమార్ కు సర్వే చేసి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.



# దివాలాకోరు సర్కారుతో రైతన్నకు దక్కని భరోసా

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్
- కాంగ్రెస్ సర్కార్ కు రైతుల ఉసురు తప్పక తగులుతుంది



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** అన్నదాతల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు భరోసాను అమలు చేయడంలో దగాకోరు కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రాజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్ మండిపడ్డారు. బీ ఆర్ ఎస్ రైతు భరోసా నిరసనలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాను ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల ఉసురు తప్పక తగులుతుందని ఎద్దేవా చేశారు. దేవుళ్ళ మీద ఓట్లు వేసి ఓట్లు అడిగిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు రుణమాఫీపై ధ్యాస లేదని,దేవుళ్లపై ఒట్టు వేస్తే దేవుళ్లే భయపడుతున్నారని విమర్శించారు. ఇంత దివాలకోరు, దగాకోరు ప్రభుత్వాని ఎక్కడా చూడలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పచ్చ అబద్ధాలు చెబుతూ, ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రైతు రుణమాఫీ నేటికి అమలు కాలేదని, గ్రామాలలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు రైతు భరోసాను అమలు చేయలేమని చెప్పడం సిగ్గుచేటని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని, రైతు పరిస్థితి నాటి ఉమ్మడి రాష్ట్రాన్ని తలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే రైతులకు ప్రభుత్వ పనితీరు తెలుస్తుందని, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందనే పచ్చి నిజం రైతు భరోసా పై సంబంధిత మంత్రి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని దుయ్యబట్టారు. రైతు శ్రేయస్సుపై కనీస జ్ఞానం లేకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. రైతును విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా బాగుపడ్డట్లు చరిత్రలో లేదని శ్రీనివాస్ గుర్తు చేశారు.

# దశదినకర్మ కార్యక్రమంలో సంతాపం తెలియజేసిన బాల్యమిత్రులు

**రాయపర్తి 21 అక్టోబర్ (నవ భూమి):** తిరుమలాయపల్లి గ్రామం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా ఇటీవల మరణించిన బొమ్మెర వెంకన్న దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు గజవెల్లి రామశేఖర్ గజవెల్లి ప్రసాద్ యాదగిరి నరోత్తం రెడ్డి ఎల్లయ్య ఎం డి యూసఫ్ ఎండి యాకూబ్ బిక్షపతి గద్దం శ్రీను తదితర మిత్రులు పాల్గొనడం జరిగింది



## రైతు బందు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

### ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీలు





**కౌడిపల్లి నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షులు రామా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఖరీఫ్ రబీ సీజన్లకు సంబంధించి రైతు భరోసా డబ్బులు రూ.15 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని రెండు లక్షల లోపు రుణమాఫీ ప్రతి రైతుకు వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకోతో రోడ్డు కిరువైపులా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతకుముందు ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజునాయక్, మాజీ సర్పంచులు ఎల్లం, రాజు, బీఆర్ఎస్ యువ నాయకుడు పోల నవీన్, నాయకులుఅమర్ సింగ్,మైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తాటి నర్సింలు, కిషోర్ గౌడ్, గౌరెడ్డి, షాదుల్లా, సోషల్ మీడియా కన్వీనర్ రవి సాగర్, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## నేడు నందవరంలో ప్రజా దర్బార్

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 24 (నవభూమి):** నందవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కారానికి మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సమస్యలు ఉంటే అర్జీల రూపంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, దృష్టికి వ్యక్తిగత సామాజిక అన్ని విభాగాల సమస్యలను ప్రజా దర్బార్ లో పరిష్కరించుకోగలరని తెలుగుదేశం పార్టీ కార్యాలయం తెలిపింది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వినతులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



### ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే

# ఒకే ఒక్కడు... పోలీస్

- నిరంతరం ప్రజాసేవలోనే, ప్రజాసేవ కోసమే పని చేసే ఏకైక జీవి పోలీస్
- పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం
- నేరాలను అరికట్టడంలో చిరుకైన పాత్ర పోషిస్తున్న పోలీసులు
- పోలీస్ అమరవీరుల దినోత్సవం ప్రత్యేక కథనం




**కల్వకుర్తి,అక్టోబర్ 21,(నవభూమి న్యూస్ ప్రతినిధి):-** ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ పోలీసు అమర వీరుల దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకుంటారు పోలీసులు, ప్రజలు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే నేడు పోలీసు అమర వీరుల దినోత్సవం. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి,మరణించే పోలీసులకి,అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత.పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.అక్టోబర్ 21,అంటే పోలీసు అమరవీరుల దినం.1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు.వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 65 ఏళ్లు.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు.ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే.పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే.ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే.దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది,సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం,నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. సమయపాలన లేని విధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు...ఇలా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలామంది పోలీసులు వాపోతున్నారు.పోలీసులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు.పోలీసులకు షిఫ్ట్ డ్యూటీలు అమలు చేయలంటూ ఉమ్మడి ప్రభుత్వం 2007లో జీవో జారీ చేసింది. 24 యేళ్లు గడిచినా ఆ ఊసే లేదు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చితే పోలీసుల విధులు విభిన్నం.వీరికి పని గంటలతో సంబంధం ఉండదు. నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రతిక్షణం ఆలోచించాల్సిందే. దీంతో వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి కారణంగా అనారోగ్య సమస్యలుఎదుర్కొంటున్నారు. పోలీసులు అందరినీ పరిగణనలోకి తీసుకొంటే 80 శాతం మంది తలనొప్పి,బీపీ,మధుమేహం,మెడ, వెన్నునొప్పి ఇలా ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. హెూంగార్డు,కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుళ్ల పరిస్థితి మరీ దారుణం.డ్యూటీకి వచ్చింది మొదలు తిరిగి ఇంటికి వెళ్లేంత వరకు విరామం లేకుండా పనిచేయాల్సిందే.బందోబస్తు డ్యూటీల్లో పాల్గొనేవారి పరిస్థితి సరేసరి.సిబ్బంది కొరత కారణంగా సెలవులు మంజూరుకాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రోజూ 40 మంది సిబ్బంది అనారోగ్యంతోనే విధులకు హాజరవుతున్నట్లు సమాచారం. ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహించే సిబ్బంది కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. ట్రాఫిక్ సిబ్బంది అనారోగ్యకర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం వారికిఅదనపు వైద్య వేతనం చెల్లిస్తున్నా సరైన ఆరోగ్య పరీక్షలు ఎన్ని ఉన్న ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్ని సమస్యల మధ్య సమాజానికి ఇంత సేవ చేస్తున్న పోలీసులను గౌరవించడం మనందరి బాధ్యత.

## ఛాంపియన్ ట్రోఫీ విజేతలకు బహుమతుల ప్రధానం

**కాటారం,అక్టోబర్ 21 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ, శంకరాంపెల్లి, రేగులగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో ఛాంపియన్ ట్రోఫీ నీ నిర్వహించారు.సోమవారం రోజున ఫైనల్ కు చేరిన ఇరు జట్ల కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.మ్యాచ్ అనంతరం ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలో చాంపియన్ ట్రోపి విజేతలు, క్రీడాకారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.



